'అనూ!'

'ఊఁ.'

'అతను వచ్చాడు.'

'ఎవరూ?'

'రవీంద్ర.'

అనూరాధ హృదయవీణాతంత్రులు శ్రుతి చేసుకున్నాయి. 'నిజంగా!'

'నిజమే! కాని, జాగ్రత్తగా మాట్లాడు. నాకేదో భయంగా వుంది.'

'నీవిక్కడే వుండు వదినా! భయమంటే నాకు భయం లేదు.'

మందగమనంతో రవీంద్ర కూర్చున్న గదిలోకి అడుగుపెట్టింది అనూరాధ. ఆమె ఆశించినట్లు అతని చూపులు ఆమెకోసం నిరీక్షించటంలేదు.

గాఢంగా నిట్టూర్చింది. 'ఇన్నాళ్లకు మీకు దయగల్గినందుకు కృతజ్ఞురాల్ని... మీరు వెనకటిలా గట్టిగా చెప్పనక్కర్లేదు.'

ఆమె వైపొక చూపు చూసి తల వంచుకున్నాడు రవీంద్ర. ఆమె చెవిలో హియరింగ్ ఎయిడ్ వుంది.

'అన్నయ్య కొన్నాడు.' ఇప్పుడు దీని సహాయంతో వినగల్గుతున్నాను.'

ఆమె వైపొక చూపు చూసి తల వంచుకున్నాడు రవీంద్ర. 'క్షమించు. ఆత్మవంచన చేసుకోలేక ఇన్నాళ్ళు ఆగాను. ఇకపై నా బాధ నీకుండదు. దీనిపై సంతకం పెట్టు!'

ఆమె తెల్లబోయింది. 'ఏమిటిది?'

'నేను చెప్పలేను. నువ్వే చూడు.'

వణికే చేతులతో ఆమె ఆ కాగితాన్ని అందుకుంది. రెండు వాక్యాలు చదివేసరికి అంతా అర్థమయింది. నిస్సత్తువ కృంగదీసింది. పగిలే గుండెల్ని చిక్కబట్టుకుంటూ ముని పంటితో వణికే పెదవుల్ని నొక్కిపెట్టింది.

'ఈ బంధాన్ని ఎందుకు త్రెంచుకోవాలనుకుంటున్నారు?'

'నీకు తెలియదా? నా నోటితో ఎందుకు చెప్పించాలని చూస్తావు?'

'నా రూపం మారిపోతే నా మనస్సు కూడ మారిపోయిందనా మీ ఉద్దేశ్యం!'

'కాదు. అలా అయితే నా బాధ అర్థం చేసుకుంటావన్న ఆశతో వచ్చేవాడనే కాదు.'

'నాకొామాత్రపు విలువ ఇచ్చినందుకు కృతజ్ఞురాల్ని. ఒక్క సంతకంతో మీకీ బంధం తెగిపోవచ్చు. కాని, ఇన్నాళ్ళ మిమ్మల్నే ఆరాధిస్తూ మీమీదే ఆశలు పెంచుకున్న నే నెలా త్రెంచుకోగలను? వివాహాలు స్వర్గంలోనే నిశ్చయింపబడతాయన్న సనాతన సిద్ధాంతాన్ని జీర్ణించుకున్న దాన్ని నేను. ఈ బంధంలోని అనుబంధాన్ని నమ్మలేని నాగరికురాల్ని కాదు. నాకిది సాధ్యం కాదు...' ఆమె కంఠం గాద్గదికమైంది.

'చదువుకున్న దానివి...'

'అవును. ఇప్పుడెందుకు చదువుకున్నానా అని బాధ పడుతున్నాను.'

'నేను పైకిరావటం నీ కిష్టంలేదా?'

ఒక్కక్షణం ఆగి, 'మీదారికి ఎప్పుడూ అడ్డురాను.' అంది అనూరాధ.

'అయితే...'

ఆమె ఒక్కక్షణంకూడ ఆగలేదు. వెంటనే ఆ కాగితంపై సంతకం చేసింది. అది తీసుకొని అతను లేవబోయాడు.

'ఒక్కమాట. ఈ సంతకంతో మీరు నాతోటి బంధాన్ని త్రెంచుకున్నారు. కాని, మీ చేతుల్తో కట్టిన ఈ మంగళసూత్రం ఇంకా మీరు నావారేనని గుర్తు చేస్తోంది. అదికూడ మీచేత్తోనే తీసివేసి నన్ను దూరం చేసుకోండి..., అంతవరకు ఉగ్గబట్టుకున్న అనూరాధకు దుఃఖం పొంగి వచ్చింది.

నిర్ఘాంత పోయాడు రవీంద్ర. ఒక్కక్షణం ఏమీ తోచలేదతనికి. 'అది...నువ్వే... తీసేసుకో!'

'ఒక్కమాట వినిపొండి. మీ భవిష్యత్తును ఉజ్వలపరిచే 'అనూ' చచ్చిపోయినా మీ క్షేమంకోసం పరితపించే 'రాధ' ఎప్పుడూ జీవించే వుంటుంది. మీ ఆనందంలో కాకపోయినా కష్టంలోనయినా నేను గుర్తుకు రాకపోను. శలవు!'

రవీంద్ర అడుగుల చప్పుడు దూరం కాగానే పక్కవీధి వాలి గుండెలు పగిలేలా ఏడ్చింది అనూరాధ. చాటునుంచి అంతా విన్న కమలకి ఆమెను పలకరించి ఓదార్చే ధైర్యం లేక పోయింది!

* * *

'అనూ ఏడుస్తున్నావా?' వాసు లోపలికి వచ్చాడు.

'ఊహూ! లేదన్నయ్యా! కంట్లో నలక పడితే...'

'నీ గుండెల్లోపడిన రాయికంటె పెద్దది కాదు. కంట్లోని నలకకంటె మనస్సులోని నలతను ముందు తొలగించాలమ్మా!'

'ఈ చీకటిలో తేటగా కనిపించే ఈ వెలుగు ఎంత బాగుందో చూడు.'

'ఎందుకిలా మాట మారుస్తావు? వదిన అంతా చెప్పింది నాకు. పైపై మెరుగులకి విలువ నిచ్చేవాళ్ళకి హృదయముండదు. హృదయంలేని అతనూ నీ అర్థిస్తేనా!'

ఒకరి దురదృష్టానికి వేరొకరిని నిందించట మెందుకు? ఎవరి ఆనందాన్ని వారు అన్వేషించు కోవటంలో తప్పేముంది?'

'అయితే, మొత్తం చీకటినే పారదోలి వెలుగు తెచ్చుకోక చీకటిలో వెలుగు చూద్దామని ఎందుకు ప్రయత్నిస్తున్నావు?'

'అంత మిరిమిట్లు గొలిపే వెలుగు మీద నమ్మకం లేకనే! ఎప్పటికయినా సత్యమయినది—నిర్మలమైనది ఈ చీకటిలో తేటగా కనిపించే వెలుగు నక్షత్రమే!'

'ఇంత చిన్నవయసులో నీవింత బరువుగా మాట్లాడటం నేను భరించలేను. ఇప్పుడో లక్షాధికారి కూతురితో స్నేహం చేసుకున్నాడు రవి. అతనికి కావల్సింది ఆమె అందం. అంతకు పదిరెట్లు సౌందర్యంతో వెలిగిన పెళ్ళినాటి అనూరాధను అతను మర్చిపోయాడు. ఇటువంటి చపలచిత్తుడిని కట్టుకోవటం నీ దురదృష్టం. రాజశేఖరం గారికి నాన్న ఇచ్చిన మాటకోసం--ఆయన ఆత్మశాంతికోసం ఈ పెళ్ళి నాచేతులమీద జరిపించాను. అందుకప్పుడు ఎంత ఆనందించానో—ఇప్పుడు ఉంచెలంచెలవీడ నీ జీవితంలో ముంచుకొచ్చిన కష్టాలకు అంత బాధ పడుతున్నాను. ఏమయినా నువ్వు విడాకుల పత్రంమీద సంతకం చేయటం మంచిదే అయింది.'

'కాదు. అది ఆయన్నింకా మనోవేదనకి గురి చేస్తుంది.'

'ఆ మూర్ఖుడిమీద నీకు జాలెందుకు?'

'అన్నయ్యా!..ఆయన నా భర్త!'

'ఒకప్పుడు. ఇప్పుడుకాదు.నువ్వు సంతకం చేసినప్పుడే ఆ పెళ్ళి రద్దయిపోయింది.'

'నేను నమ్మను. అదే నిజమయితే ఈ అనుబంధాలకి అర్థమే వుండదు.'

'అనురాగ మున్నప్పటి మాటకదా! ఇప్పుడు రవికి నీవంటే ఇష్టంలేదు. నీకు అతనంటే...'

'ఇష్టం వుంది.' అని మెత్తగా నవ్వింది అనూరాధ.

'పిచ్చిపిల్లా! నీ అనురాగంలో వందో వంతున్నా అతడు నీనుండి విడాకు లడిగి వుండేవాడు కాదు. అతనికి కావల్సిందేదో దొరికింది. ఇప్పుడు నీవక్కర్లేదు.'

'ఒకప్పుడు కావల్సి వస్తానని నా నమ్మిక.'

'నీ భ్రమ.'

'ఎవరిపిచ్చి వారి కానందం!' అంటూ ఆమె చిన్నగా నవ్వింది.

* * *

'కమలా!'

'ఏమిటా కంగారు?'

'అనూ ఏది?'

'ఏదో చదువుకుంటూంది. ఇంతకీ ఏమయిందండీ!'

'రవికి ఏక్సిడెంటు అయిందిట. లేబరేటరీలో వుండగా...' వాసు మాటలు మింగేసాడు. అతనికంఠం వణుకుతోంది.

'అయ్యో!' కమల గొంతువిని కంగారుగా అక్కడికి వచ్చింది అనూరాధ.

'ఏమిటన్నయ్యా!'

'మరేం కంగారులేదు అనూ! ఏదో చిన్న ప్రమాదం జరిగింది కెమికల్ లేబ్‌లో—మరి అప్పుడక్కడెందుకున్నాడో—రవికి గాయాలు తగిలాయిట...'

ఆమెగుండెలు దడదడలాడాయి. 'మరేం ప్రమాదమయినవి కాదుకదా!'

'అయివుండదు. లేకపోతే ప్రమాదం జరిగి నాల్గురోజులయ్యేవరకు వాళ్ళమ్మ ఆగి ఎందుకు ఫోన్ చేస్తుంది?'

'అత్తయ్య ఫోన్ చేయించారా?' అనూరాధ వణికే కంఠంలో మాటలు కొదువయినాయి.

'ఆ! కొడుకు కష్టంలో వున్నాడు కనుక ఇప్పుడు విడాకులిచ్చిన ఓనాటి కోడలు కావల్సి వచ్చింది. నీ హృదయమూ ఎరుగని నిన్ను గుండెజబ్బుతో పోయిన రాజశేఖరంగారి మంచితనాన్ని కప్పిపుచ్చి 'కోడలు అడుగుపెట్టి మామగార్ని సాగనంపింద'న్న అపనిందలతో హింసించింది...' వాసు ఆవేశాన్ని అడ్డగిస్తూ,... 'ఇప్పుడవన్నీ ఎందుకండీ! అసలే ఆమె బాధపడుతుంటే...' అంది కమల.

'నేనన్నది అదే! అలాబాధపడటం అనవసరం. మంచిమనసు తప్ప మరేమీ ఆశించని రాజశేఖరంగారు అనూని రవి యిష్టపూర్వకంగానే కోడలుగా చేసుకున్నారు. కాని, ఆయన పోయాక కొడుకు మనసు విరిచి అనూని రాచి రంపాన పెట్టింది. అనూ చావు బ్రతుకుల్లోవుంటే ఒక్కసారయినా వచ్చి చూసి పోలేదు సరిగదా— నానా మాటలు అంది. ఇప్పుడామె నాదుకోవల్సిన అవసరం మన కేముంది? తమదాకా వస్తే కాని ఎవరికీ తెలియదు!'

వాసు మాటలు వినిపించుకునే స్థితిలో లేదు అనూరాధ. '...ఇంతకీ వారెక్కడున్నారు అన్నయ్యా!'

'హాస్పటల్లో ప్రాణాపాయం లేదు...కాని, కళ్ళు...'

'ఊ! కళ్ళు...కళ్ళ కేమయింది?' ఆమె గుండె లొక్షణం ఆగిపోయినట్లయినాయి.

'వివరాలు తెలియవు.'

'అయితే, వెంటనే వెళ్ళి చూడాలి.'

'మళ్ళీ వచ్చి నీవు చావు బ్రతుకుల్లో వుంటే ఒక్కసారికూడ చూడటానికి రాని ఆ కరనుడిమీద నీకిప్పుడు జాలెందుకు కమ్మా!'

'నీ ప్రశ్నలకు జవాబులు చెప్పే స్థితిలో లేను. ఆయన నా భర్త. నేను వారి కష్టంలో ఆదుకోవటం నా కర్తవ్యం! అంతే.'

* * *

'సిస్టర్...'

'ఏం కావాలి?'

'ఎవరది? గొంతు ఎక్కడో విన్నట్లుంది.'

'నన్ను ఈ వార్డులో క్రొత్తగా వేసారు.'

'నీ పేరు?'

'...నా పేరులో ఏముంది సిస్టర్—అని పిలవండి. పలుకుతాను.'

'అది కాదు. నీ కంఠంలో వున్న మాధు

క్యము, అప్యాయత నీ పేరులో కూడా చూడాలని'

'సుభాషిణి మూగపిల్ల కావచ్చు. సుందరి కురూపి కావచ్చు. మనస్సు ప్రధానం కాని, మనిషి పేరులో ఏముంది?'

'నీవన్నది నిజం. అయితే, నాకో చిన్న సహాయం చేసిపెడతావా?'

'అందుకేగా నేనిక్కడున్నది!'

'ఆశించినవాళ్ళు కష్టంలో కనపడకపోతే ఎంత బాధగా వుంటుంది? నాకి ప్రమాదం జరిగి నాల్గు రోజులయింది. రెండోసారి సరోజ నన్ను చూడటానికి రాలేదు. కొంచెం ఫోన్ చేసి ఆమెనోసారి రమ్మని చెప్పగలవా!'

'అలాగే!' ఫోన్ నెంబరు తీసుకొని ఆమె వెళ్ళిపోయింది.

ఐదు నిమిషాలు ఐదు యుగాలుగా గడిచాయి అతనికి. 'ఇప్పుడే వస్తానని చెప్పింది.' అంది నర్స్.

'ఇదే మాట రెండు రోజులుగా అంటోంది. కాని, రాలేదు. మనుషులిలా క్షణంలో ఎలా మారిపోతారో!..' కొంచెంసేపాగి, 'సిస్టర్...' అని పిలిచాడతను.

'ఎస్...'

'సరోజ రాగానే చెప్పు. నీవిక్కడే వుంటావుగా!'

'అలాగే.'

అతను మౌనంగా పడుకున్నాడు. అరగంట గడిచింది.

ఓ మెత్తని కరస్పర్శకు ఉలిక్కిపడి, 'ఎవరూ?' అన్నాడు రవీంద్ర.

'సిస్టర్‌ని. సరోజ వచ్చింది.'

ఒక్క ఉదుటున పైకిలేచి కూర్చున్నాడతను. 'వచ్చిందా! త్వరగా పిలు.'

'నేనిక్కడే వున్నాను—రవీ!'

'సరూ! వచ్చావా? నాన్నగారు రాలేదా?'

'నాన్నగారు ఇక్కడే వున్నారు. మీకు కులాసాగావుందా!'

'ఆత్మీయుల కోసం మొహం వాచివున్నాను. రెండురోజులనుంచి నీకోసం ఎంత నిరీక్షిస్తున్నానో!'

'వద్దామనే అనుకున్నాము రవీ! ఎవరో బంధువులు వచ్చారు. దానితో హడావిడి.. మీకింత కష్టం వచ్చినందుకు మాకందరికీ బాధగావుంది.' అన్నాడు సరోజ తండ్రి.

'సరోజ నా సన్నిధినవుంటే ఎన్ని కష్టాలైనా మరచిపోగలను శంకరంగారూ!'

అనూ

'నిజమే ననుకో!.. అదయినా ఎన్నాళ్ళుంటుంది? రేపు పెళ్ళయి అత్తవారింటికి...'

రవీంద్ర వణికితూ అరిచాడు. 'శంకరం గారూ! ఏమిటి మీరనేది?'

'ఆవేశపడకు రవీంద్రా! మీ ఇద్దరూ పెళ్ళి చేసుకోవాలనుకున్నారు. నిజమే! ఈ ప్రమాదం జరగపోతే తప్పక జరిగివుండేది కూడా! కాని ఇప్పుడు నీ పరిస్థితి ఏమిటో నీకు తెలుసు...'

'నాకేమైందని? నాల్గురోజులు పోతే కట్లు విప్పేస్తారు. తిరిగివస్తాను నేను.'

ఓ క్షణం అంతటా నిశ్శబ్దం.

'మాట్లాడరేమిటి శంకరంగారూ!'

'మీ పరిస్థితి చూస్తే బాధగావుంది రవీ! మీకెలా చెప్పాలో...'

'...శంకరంగారూ! రోగితో నిరాశాపూరితమైన మాటలు మాట్లాడటం మంచిదికాదు' దయయుంచి మీరు వెంటనే వెళ్ళిపొండి.' నర్స్ కంఠం కంపించింది.

'సిస్టర్!' రవి అరిచాడు—' నా అతిథుల్ని పొమ్మనటానికి నువ్వెవరివి?'

'మీ ఆరోగ్యం కాపాడటం నా విధి.'

'నాకేమీ కాలేదు. నేను చూడగలను.'

'మీ రిప్పుడు ఆవేశపడుతున్నారు. మేము మళ్ళీ వస్తాములెండి...' శంకరంగారు అన్నారు నెమ్మదిగా.

'వెళ్ళిపోకండి. సరూ! నన్నువదలి వెళ్ళిపోకు. నాకేమీకాలేదు. ఇదిగో ఇప్పుడే నా కళ్ళు చూపిస్తాను..!' నర్స్ అడ్డుకునే లోగానే అనుకోని ప్రమాదం జరిగిపోయింది. అతను కట్లు వూడ లాక్కున్నాడు.

'అయ్యో! నాకేం కనిపించటంలేదు. అంతా అంధకారంగావుంది. సరూ! నువ్వెక్కడున్నావు? నాకళ్ళు పోయాయి సరూ!...' రవీంద్ర చేతులు బలంగా పట్టుకొని నర్సులిద్దరు డాక్టరుకోసం కేకలు వేసారు. అతను చంటిపిల్లవాడిలా ఏడ్చాడు. డాక్టరు వచ్చి తిరిగి కట్లుకట్టాడు.

'మిస్టర్ రవీ! చివరి ఆశతో మేము ప్రయత్నిస్తున్నాము. మీ ఆవేశంలో ఆ ఆశ కూడా లేకుండా చేసుకున్నారు. మా చేతుల్లో వున్నంతవరకు చేస్తాము. ఆపై దేవునిదయ. ధైర్యంగా వుండండి' అంతకన్నా డాక్టర్ ఏం చెప్పగలడు?

ఆ పైన రవీంద్ర చాలసేపు మాట్లాడలేదు. మౌనంగా పడుకున్నాడు.

తిరిగి అదే మృదు స్పర్శ!

'సిస్టర్!'

'ఆ!'

'నన్ను క్షమించు. అనవసరంగా నీపై కోప్పడ్డాను.'

'ఫర్వాలేదు. ముందీ మందు త్రాగండి.' ఆమె అతని వెన్నుకి అసరా ఇచ్చి మందు త్రాగించింది. తిరిగి వెనక్కి వాలాడు రవీంద్ర.

'సిస్టర్! సరోజ వెళ్ళిపోయింది కదూ!'

'ఊఁ!'

'నేను నీకేమవుతాను? నాకోసం నీవెందుకింత తాపత్రయ పడుతున్నావు?'

'అది నా ధర్మం!'

'హుఁ! నా అన్న వాళ్ళకి అక్కర్లేక పోయాను. డబ్బు, రూపం, ఆపైన చిత్రకళ ఇన్ని వున్నవాడితో ఎవరయినా స్నేహం చేస్తారు. కాని, కళ్ళు పోయాక చూస్తూ ఎవరు మాత్రం తమ గొంతు కోసుకుంటారు? అవును. సరోజకు నేనిప్పుడు తగను.' అతనో నిమిషం ఆగాడు. '...సంతోషంలో వున్నప్పుడు ఎంతమందయినా చుట్టూ మూగుతుంటారు. కష్టంలో పలకరింపుకే కనిపించరు. ఏమిటో ఈ జీవితం!'

'నేనున్నాను. నాతో మాట్లాడండి. కళ్ళులేని వాళ్ళెంతమంది ఆశలో జీవించటం లేదూ? అన్నిటికీ నేనిక్కడుంటే మీకీ బాధ ఎందుకు? కళ్ళతోకంటె మనస్సుతో చూసినదే సత్యము—సుందరము! నా కళ్ళతో మీరేదయినా చూడగలరు. నా కళ్ళే మీవి.'

'సిస్టర్! నీ మాటలు వింటుంటే నా 'అనూ' గుర్తుకు వస్తోంది...'

'ఎవరామె?'

'ఒకప్పుడు నా భార్య!'

'ఉహుఁ!'

'ఏం—ఆశ్చర్యంగా వుందా! అవును. 'అనూ' నుంచి విడాకులు అడిగిపుచ్చుకుని ఇప్పుడొంటరినైన నిర్భాగ్యుడిని.'

'...'

'ఎందుకో అడగాలనుంది కదూ! చెప్తే నన్ను అసహ్యించుకుంటావు సిస్టర్! అయినా నా మనస్సులోని ఆవేదనని ఆత్మీయులకి

హెడన్సా



మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును

రు. 700 సంపాదించండి

మీ విరామకాలంలో రు. 165 విలువగల ప్రపంచ ప్రఖ్యాత "ఒమేగా" (ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్) ట్రాన్సిస్టర్ విరివిగా విక్రయించి, నెలకు రు. 700 సంపాదించుకొనండి. షరతులకు శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి.

REGENT RADIO CORPORATION,
23, Beadonpura, (APW-Z) Delhi-5.

పండిట్
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
దేహపుష్టికి ఆరోగ్యానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రై. లిమిటెడ్
మదరాసు-17.

వాయిదా పద్ధతిపై ట్రాన్సిస్టర్



రు. 225 విలువగల "బ్రిస్టల్" 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్‌ను నెలకు రు. 25 చెల్లించుకొను పద్ధతిపై పొందండి. నేడే మీ అడ్రసును మాకు పంపండి.

BRITISH AGENCIES (E)
Post Box 1702, Delhi—6.

అనూ

చెప్పుకోవాలని వుంది. వింటావా సిస్టర్!

'చెప్పండి.'

'అనూ' అంటే 'అనూరాధ' అన్నమాట. నేను ముద్దుగా 'అనూ' అని పిలుచుకునే వాడిని. నా జీవిత భాగస్వామిని అయిననాడు ఆమె అందాలరాశి మాత్రమే కాదు—నా చిత్ర రచనకి ఆయువుపట్టు. కాని, నాన్న గారి మరణంతో ప్రారంభమయిన కష్టాలు అనూకి మశూచి వచ్చి నాకు ఆరాధ్యనీయమైన ఆమె సౌందర్యాన్ని నాశనంచేసి ఆమెను చెవిటిదాన్నిచేసి నన్నో నిర్భాగ్యుడిని చేసే వరకు ముగియలేదు. ఆమె శిథిల సౌందర్యం నా జీవితాశయాల్ని నిర్వీర్యంచేసి నన్ను విరక్తుడిని చేసింది. ఎన్నోసార్లు విందు చేసుకున్న కళ్ళతో తిరిగి ఆమె వికృత రూపాన్ని చూసే ధైర్యం లేకపోయింది నాకు. కాని, ఇప్పుడా కళ్ళే పోగొట్టుకున్నాను ... అదే విరక్తిలో వుండగా సరోజ నా జీవితంలో అడుగుపెట్టింది. నాలో ఉద్దీపన కలిగించిన రెండవ వ్యక్తి సరోజ. భావి జీవితంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నాకు—అందమైన భార్య ప్రక్కన వున్నప్పుడే నా చిత్రకళకు రాణింపు వుంటుందనుకున్న నాకు 'అనూ'నుంచి విడాకులు కోరటంతప్ప గత్యంతరం లేకపోయింది. కాని, ఆ అమృత హృదయిని పల్లెత్తుమాట అనలేదు. ఇప్పుడామె మాటలు అక్షరాలా నిజమనిపిస్తున్నాయి. ఏమందో తెలుసా!'

'ఏమంది?'

'—మీ ఆనందంలో కాకపోయినా కష్టంలో నయినా నేను గుర్తుకు రాక పోను—అని. లేకపోతే, ఇన్నాళ్ళకి ఆమె ఇప్పుడే ఎందుకు గుర్తు రావాలి? నిజంగా ఆమెకీ విషయం తెలిస్తే ఈపాటికి రాకుండా వుండేదా! అనూ అన్నది నిజం! ఒక్క సంతకంతో తెగిపోయే బంధాలు అనుబంధాలు ఎలా అవుతాయి? ఇంతవరకు ఈ చర్మ చక్షువులతో బాహ్య సౌందర్యాన్నే చూసి ఆనందించగలిగాను కాని... ఆత్మను సంయమనం చేయలేకపోయాను. ఇన్నాళ్ళు నేను కళ్ళుండి గుడ్డివాడిని, ఇప్పుడు కళ్ళుపోయి...'

'ఆవేశ పడకండి.'

'ఆవేశంకాదు సిస్టర్! ఆవేదన. ఇప్పుడిప్పుడే మనస్సుతో చూడగల్గుతున్న నాకు జీవిత సత్యాలు అర్థమవుతున్నాయి. ఆమె హృదయ సౌందర్యాన్ని నాకు కళ్ళున్నంత కాలం చూసే అదృష్టం లేకపోయింది; ఆమె మాటల్ని నిజం చేయటానికే నేమో నాకు విధి ఈ శిక్ష విధించింది.'

'అలా అనకండి. అవకాశాలు అందరికీ రావు.'

'నీకు తెలియదు సిస్టర్! అవకాశాలు వచ్చికూడ చేజార విడుచుకున్న నిర్భాగ్యుణ్ణి. ఒక్క బాహ్య సౌందర్యమే నా చిత్రకళకు ఉద్దీపనశక్తి నిస్తుందని భ్రమపడ్డాను. ఆ ఉన్మాదంలో జీవితపు విలువల్ని, అనుబంధాల అర్థాల్ని గ్రహించుకోలేక పోయాను. తన అందం, ఆరోగ్యం అన్నీ పోగొట్టుకున్న ఆ అమాయకురాలికి భర్తగా నేను చూపినదేమిటి? నిరసన — నిర్లక్ష్యం— నిరాదరణ—ఆఖరికి వివాహం రద్దుచేసుకోటానికి అంక్ష విధించాను. అందం, ఐశ్వర్యం, పేరు ప్రతిష్టలు—ఏవీ లేకపోయినా ఒక్క అనురాగంతో జీవించవచ్చు. అందుకు 'అనూ' జీవితమే నాకు ప్రత్యక్ష సాక్షి. కాని, నేను ఒక్క చిత్రకళకేకాదు—జీవితంలో ఇక దేనికీ పనికిరాను. గుడ్డి బ్రతుక్కీక ముక్తేమిటి? ఇంతకన్నా మరణం మేలుకదూ!...'

'అంత మాటనకండి.'

'సిస్టర్!... నువ్వు ఏడుస్తున్నావా? నేనింకా ఎంతమంది నేడిపించను?'

ఆమె దుఃఖం ఆపుకుంటోంది.

'రవీ! మీరో మాటివ్వాలి నాకు.'

'నా క్షేమంకోరే నీ కంతకంటె ఏమివ్వగలను?'

'మీరే నిరాశకు లోనుకాకూడదు.'

'కాని' ఆసరాలేని ఈ అంధకారంలో ఎట్లా పయనించను?'

'నాకళ్ళే మీవని ఎప్పుడో చెప్పాను కదా!'

'ముక్కూమొహం తెలియని నాకోసం ఏబంధం నిన్నిట్లా పలికిస్తోంది.'

'అనుబంధం! జీవితంలో అందరూ ఒక్కరికోసం ఏమీచేయలేక పోవచ్చు. ఏ ఒక్కరో ఏదో కొంత ఆసరా ఇవ్వటంలో ఆశ్చర్యమేముంది?'

* * *

'అమ్మా! రోజూ ప్రొద్దున్నే వచ్చే సిస్టర్ మధ్యాహ్నం కావస్తున్నా రాలేదేమిటి?'

'వస్తుంది రవీ! నెల రోజులుగా నిన్ను కనిపెట్టుకొని వున్నది—ఒక పూట అలా ఆలస్యమయ్యేసరికి ఇంత ఇదవుతావేమి రా?'

రవీంద్ర మందహాసం చేసాడు. 'ఏమోనమ్మా! ఆమె ప్రక్కన లేకపోతే నాకు క్షణం కూడా తోచటం లేదు. ఈ బంధం ఏనాటిదో!'

కొంతసేపు మౌనం.

'రవీ!'

'అమ్మా!'

'ఈ బంధం ఏనాటిదో కాదు. నీ పెళ్ళినాటిదేరా!'

'అంటే!'

'ఇన్నాళ్ళు ఆమె కోరిక మీద నీకు చెప్పలేదు కాని, ఆమె ఎవరో కాదు...మన అనూరాధ!'

'....ఏమిటమ్మా నువ్వనేది. నాకు పిచ్చెక్కిపోతోంది...సిస్టర్...అనూ, ఒక్కరేనా?'

'ఆవేశపడకు రవీ! నీకు కొంచెం నెమ్మదిగా వుంది కదా అని చెప్తున్నాను. ఇన్నాళ్ళు ఉగ్గబట్టుకున్నాను. ఇక ఆ దేవత కన్యాయం చేయాలని లేదు. అవును బాబూ! అనూ దేవత. ఒకనాడు ఆమెను కష్టపెట్టావు. అయినా ఈనాడు మన ఇంటికే వెలుగైంది...ఆమే లేకపోతే మననేమైపోదుమో!'

'అయ్యో! ఇప్పటికీ నా మనో నేత్రాలు తెరుచుకోలేదే? ఇన్నాళ్ళు నీకు దగ్గరగా వుండి నీ సేవ అందుకుంటూ నీ ఆప్యాయతననుభవిస్తూ నిన్ను గుర్తుపట్టలేకపోయానా అనూ! నన్నింత నికృష్టునిగా ఎందుకు పుట్టించావు భగవాన్! మళ్ళీ నానుండి ఆమెను దూరం చేస్తున్నావా ప్రభూ!'

'లేదు బాబూ! అనూ ఇప్పుడే వస్తుంది. నిన్ను విడిచి ఎక్కడికీ పోలేదు.'

'అలా అతను మౌనంగా రోదిస్తూ వుండిపోయాడు.

మరో గంట గడిచింది. ఆమె రాలేదు. అంతకంతకే అతనిలో ఆతురత పెరుకుపోతోంది.

'అమ్మా! ఏమని చెప్పి వెళ్ళింది? ఇంకా రాలేదేమిటి?'

వుడ్‌వార్డ్స్‌తో

మీ శిశువును ఆరోగ్యంగాను, ఆనందంగాను వుంచండి

వుడ్‌వార్డ్స్, కడుపునొప్పి, పళ్ళరావడం, కడుపు ఉబ్బరం, పళ్ళొచ్చేయునపుడు కలిగే జబ్బులకు తక్షణ నివారణ కలిగించును. వుడ్‌వార్డ్స్ గ్రైప్ వాటర్‌ను సర్వదా సిద్ధంగా వుంచుకొండి!

తెలివైన తల్లులు 100 ఏళ్లకు పైగా వాడుచున్నారు.

LPE Aiyars. S. 10 TL

'హాస్పిటల్లో అమ్మగారింటికి వెళ్ళి వస్తానంది బాబూ!'

'ఒకవేళ అలా హాస్పటలుకు గాని వెళ్ళిం దేమో!— ఫోన్ చేయరాదూ!'

ఐదు నిమిషాల్లో ఆమె తిరిగి వచ్చింది. 'మీ మందుకోసమే అక్కడికి వెళ్ళిందిట. కాని, తర్వాత ఆమె కనపడలేదని ఓ నర్సు

అనూ

చెప్పింది...అలా అయితే వస్తుండాలి. కాని చెవిలో పెట్టుకునే రేడియో ఇక్కడ మర్చిపోయి వెళ్ళిందిరా! అదే నాకు బాధగా వుంది —'

'అయ్యో!'

'కంగారుపడకు. మరికొంతసేపు చూద్దాం. అదిగో డాక్టరుగారు వచ్చారు.'

'గుడ్ మార్నింగ్ డాక్టర్!'

'గుడ్ మార్నింగ్ రవీ! నీకో సంతోష కరమైన వార్త.'

'ఏమిటది డాక్టర్!'

'ఓ త్యాగమూర్తి తన కళ్ళను నీకు దానంచేసింది. ప్రత్యేకంగా నీ పేరు చెప్పి నీకు దృష్టి ప్రసాదించటానికే తన కళ్ళను ఐబేంక్‌కి ఇస్తున్నానని ఆమె తన మరణ వాఙ్మూలంలో చెప్పింది. జనరల్ హాస్పిటల్‌నుంచి నా మిత్రుడు, ఫోన్‌చేసి చెప్పాడు. ఆమె గంట క్రితమే హాస్పటలు వద్ద రోడ్డు క్రాస్‌చేస్తూ లారీహారన్ విని పించుకోలేక ప్రమాదంలో చిక్కుకుందిట...'

వణికే కంఠంలో రవీంద్ర అడిగాడు. 'ఎవరా త్యాగమూర్తి?'

ఐయామ్ సారీ రవీ! పేరు అడగటం మర్చిపోయాను. నీకింక స్వల్ప వ్యవధి లోనే కళ్ళు రావటానికి అవకాశం వుంది కదా అన్న ఆనందంలో ఆ త్యాగమూర్తి వివరాలడగటం మర్చిపోయాను, డ్యూటీకి పోతూ ఈ శుభవార్త తెలియజేద్దామని ఇలా వచ్చాను.'

'మరోసారి ఫోన్‌చేసి కనుక్కోండి డాక్టర్! ప్లీజ్! అంతవరకు నాకు తృప్తిలేదు.'

ఐదు నిమిషాల్లో డాక్టరు ఫోన్‌చేసి ఖిన్నవదనంతో తిరిగి వచ్చాడు.

రవీంద్ర తల్లి గొంతు వినిపించింది! 'మాట్లాడరేం—డాక్టర్! ఆ అమృతమూర్తి ఎవరు?'

'త్వరగా చెప్పండి డాక్టర్! మీ మౌనాన్ని భరించలేక పోతున్నాను.' రవీంద్ర వణికే కంఠంతో అర్థించాడు.

'సంతోషవార్త చెప్పిన నోటితోనే ఆ విషాదవార్త చెప్పవల్సిరావటం నా దుర దృష్టం. ఆ త్యాగమూర్తి ఎవరోకాదు రవీ! ఇన్నాళ్ళు నీకు సిస్టర్‌గా సేవ చేస్తూ నీ మందుకోసం హాస్పటలుకు వచ్చిన నీ భార్య అను రాధ! ఐయామ్ వెరిసారీ!'

'అనూ!...' అని వెర్రిగా కేకపెడుతూ కుప్పగా కూలిపోయాడు రవీంద్ర.

అతని తల్లి కొయ్యబారి పోయింది. ●

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకుఇష్టమగు ఒక పుష్పముపేరునున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళవివరములున్నూ, మీసరియైన చిరునామా, వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ అగాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏవ్యవహారములో మీకు జయముకలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్య లాభముమొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1.25పై.లకు ప్రాంతము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహములేవైనాఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపై పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసుచేయబడును. ఒకసారిపరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI,
(A. W. P.) Post Box No. 86, JULLUNDUR CITY.

ముత్యాలవంటి

తెల్లని పలువరస...
సులభమైన డెంటానిక్ పద్ధతి ద్వారా మీరు అందమైన తెల్లనిదంతములను, ఆరోగ్యకరమైన చిగుళ్ళను పొందగలరు.

సోడా, మరియు క్లోరోఫిల్ తోలభించును.

బెంగాల్ కెమికల్స్,
డెంటానిక్
అంటిసెప్టిక్ టూత్ పౌడర్

కలకత్తా * బొంబాయి * కాన్పూర్ * ఢిల్లీ